# సంఘ సేవకుడు.. మహాత్మ జ్యోతిరావు పూలే

- ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు
- నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు


మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్


కనిగిరిలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు


సింగరాయకొండలో పూలే జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు

**పొన్నలూరు/కొండపి/టంగుటూరు/మద్దిపూడి/సింగరాయకొండ:** బడుగుల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే చిరస్మరణీయుడని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పూలే జయంతిని నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా కొండపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వసంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వానికి, మహిళా విద్యకు మార్గదర్శకులు జ్యోతిరావు పూలే అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అనంతరం సురేష్ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి,మండల కన్వీనర్ అరికట్ల కోటి లింగయ్య,వైస్ ఎంపీపీ కోటరాజు,పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వన్నూరు,కల్చరర్ వింగ్ అధ్యక్షుడు అళ్ళ శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు గంగాధర్, మండల సీనియర్ నాయకులు బొక్కిసమ్ సుబ్బారావు మండవ మాలకొండయ్య, బచ్చలకోటు దివి శ్రీనివాసరావు,పర్చూరు శ్రీనివాసరావు, మారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గొరెడ్డి రమణారెడ్డి, హరినారాయణ, సుబ్బయ్య,నారాయణ, సుబ్బయ్య, రామయ్య, బ్రహ్మయ్య, ప్రసాద్, శేషు, శివకష్ణ, కోర్నెలు సాంబశివరావు, సుల్తాన్, వినోద్, మహేష్, కార్తీక్, నజీర్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

☛ పొన్నలూరు సెంటర్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, పార్టీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ అనుమోలు ప్రసాద్, నాయకులు పిల్లి తిరుపతిరెడ్డి, దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, కర్నా మస్తాన్‌రెడ్డి, తన్నీరు మాల్యాద్రి పాల్గొన్నారు.


మద్దిపూడిలో పూలేకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు

☛ మద్దిపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. జ్యోతిరావ్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మాజీ మండల అధ్యక్షుడు బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, తూగుట్ల లక్ష్మీ నర్సారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, మాచేపల్లి హనుమంతురావు, నల్లపు తిరుపతిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ కొండ్రు ఇజ్రాయిల్, కొండ్రు సాల్మన్, సిబ్బంది పాల్గొన్నారు.


టంగుటూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

☛ టంగుటూరు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వాసంతి, వరుణ్, సుబ్బారావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ సింగరాయకొండ మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాదంశెట్టి గుప్తా, మహిళా అధ్యక్షురాలు యనమల మాధవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలీం, ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌రెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, పాలెపు మాధవరావు, షేక్ కరీం, మాదాల శంకర్, సోమిశెట్టి సురేష్, రాపూరి ప్రభావతి, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, పెరికాల సునీల్, పివి రెడ్డి, షేక్ అబీద్ అలీ, ఆదిపోగు యజ్ఞదత్తు, సుదర్శి వెంకట్రావు, షేక్ కరిముల్లా, శీలం రమణయ్య, మలినేని వెంకటేశ్వర్లు, సయ్యద్ అబిద్ అలీ, చొప్పర వెంకన్న, తన్నీరు రామకృష్ణ, పాలూరి శ్రీనివాసులరెడ్డి, షేక్ మహమ్మద్‌బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బిట్రగుంటలో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

**సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే..**

**హనుమంతునిపాడు/పామూరు/పీసీపల్లి/కనిగిరి రూరల్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద పూలే విగ్రహానికి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దద్దాల మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని, ఆయన అడుగు జాడల్లో పయనిద్దాం అని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, తమ్మినేని సుజాత, పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల భాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, గాలి నాగేశ్వరావు, యక్కంటి శ్రీను, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, సిగా కృష్ణారావు, వైస్ చైర్మన్లు రాచపుడి మాణిక్యరావు, గాలిబోయిన ధనుంజయ్, ఎస్కే రహీం, పార్టీ జిల్లా, నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షులు డాక్టర్ ఎస్కే రసూల్, ఎస్కే జిలాని బాషా, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, ఆయిమోల్ల నాగమణి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పొలక సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ఎస్కే షకీలా, భారతి, సుస్మిత, మహేశ్వరి, బత్తుల మాలి, కస్తాల బాలాజీ, ఎస్ మహేంద్రారెడ్డి, ఏకుల సుబ్బారెడ్డి, దాసరి మురళీ, యర్రబల్లి దేవరాజ్, పలుకూరి భాస్కర్, భూమిరెడ్డి కొండారెడ్డి, రహిమాన్, నాగూర్‌వలి గౌస్ బాషా, కరీముల్లా, మదావర్‌వలి, ఎస్కే సందాని, అబ్రహం, రహీం, ఆంధ్రా వెంకట్రావ్, పాపబత్తిన నాగేశ్వరరావు, ఇసాక్, నానీ, విల్సన్, ఉమాశంకర్ రెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ రాయుడు, ఎస్కే మున్నా, నర్రా మధు, పెద యోగయ్య, గంజి రవీంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, చెంచులు, దరిశి ఫణీ, ఇండ్లా శ్రీకాంత్, ఈర్ల శ్రీను, సౌర్య, కేశవ, హనుమారెడ్డి, కోటిరెడ్డి,వెంకట స్వామిరెడ్డి, మాల్యాద్రి, కే రాజశేఖర్‌రెడ్డి, విల్సన్, యెహోవా, దారుకుమల్లి కోటిరెడ్డి, గోడి నారాయణరెడ్డి, గోర్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

☛ హనుమంతునిపాడు మండలం మహమ్మందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిబాపూలే చిత్ర పటానికి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పొన్నలూరులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

☛ పామూరులో వైఎస్సార్ సీపీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో పూలేకు నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్.నాయబ్‌రసూల్, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.సలీం, సూరిపోగు మాల్యాద్రి, తాతపూడి రాము, దండు నారాయణరెడ్డి, గజ్జెల శేషిరెడ్డి, షేక్ నాయబ్‌రసూల్, నాగూర్‌బాషా, చింతలపూడి మల్లికార్జునరెడ్డి, షేక్.రసూల్‌ఖాన్, కోడూరి లక్ష్మినారాయణరెడ్డి, మితికేల బాలకృష్ణ, షేక్ రసూల్, పాలేటి ప్రేమ్‌కుమార్, షేక్ కాలేషా, పీ నరసింహారావు, పలువురు పాల్గొన్నారు.


పామూరులో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

☛ జరుగుమల్లి మండలం కే బిట్రగుంట గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో పూలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. నాయకులు పిన్నిక శ్రీనివాసులు, బత్తిన మనోహర్‌రావు, కాకి జయపాల్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పెద్దిరెడ్డి, కె చెంచిరెడ్డి, కె వెంకారెడ్డి, రామిరెడ్డి, గుంతోటి శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ సింగరాయకొండలో రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్యా శాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో శుక్రవారం జ్యోతిరావ్‌పూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పూలే కాంస్య విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాటిన విషపు మొక్కే కిరణ్

- చేబ్రోలు కిరణ్ వ్యాఖ్యలకు నిరసన, మానవహారం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు


నిరసన, మానవహారంలో మాట్లాడుతున్న దద్దాల

**కనిగిరిరూరల్:** మాజీ సీఎం, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుటుంబంపై అసభ్య, అనుచిత వాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్.. టీడీపీ నేత చంద్రబాబు, లోకేష్ బాబులు నాటిన విషపు మొక్కేనని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. స్థానిక పామూరు బస్టాండ్‌లో శుక్రవారం వైఎస్సార్ సీపీ, మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన, మానవ హారం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రెండేళ్ల నుంచి చేబ్రోలు కిరణ్ వైఎస్సార్ సీపీ నేతలపై, శ్రేణులపై అనుచిత వాఖ్యలు చేస్తున్నా ఎందుకు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. నాయకులను విమర్శించేందుకు చేబ్రోలు కిరణ్‌ను తయారు చేశారని తీవ్రంగా మండిపడ్డారు. కిరణ్ అరెస్టు ప్రచారంతో టీడీపీ నేతలు కొత్త నాటకం ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. టీడీపీ నీచ రాజకీయాలను ప్రజలను గమనిస్తున్నారని తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెప్తారన్నారు. చేబ్రోలు కిరణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దద్దాల, మహిళా అధ్యక్షురాలు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, తమ్మినేని సుజాత, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, లక్ష్మీ కాంతం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్‌లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక పామూరు బస్టాండ్ (చర్చి సెంటర్)నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి సీఐ ఎస్కే ఖాజావలికి ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ వివిధ విభాగాల నాయకులు ఎం నాగమణి, భారతి, షకీలా, సుస్మిత, ఆవుల భాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, సూరసాని మోహన్‌రెడ్డి, డాక్టర్ రసూల్, ఎస్కే జిలాని, డాక్టర్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి, పోలక సిద్దారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, నానిరెడ్డి, చింతం శ్రీను, మూలే రాజశేఖరరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, సిగా కృష్ణారావు, రామన బోయిన శ్రీను, అబ్రహం లింకన్, మాణిక్యరావు, కొండారెడ్డి, శంకర్‌రెడ్డి, మాల్యాద్రి, అనీల్, నాగేశ్వరరావు, మహేంద్రారెడ్డి, పులిశ్రీను, షాహీద్, రహిమాన్, నాగూర్‌వలి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


సీఐకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

## వైఎస్సార్ సీపీ కార్యకర్తపై దాడి


తీవ్ర గాయాల పాలైన మద్దినేని నరసింహారావు

**టంగుటూరు:** వైఎస్సార్ సీపీ కార్యకర్తపై టీడీపీ కార్యకర్త దాడి చేశాడు. మండలంలోని పొందూరు పంచాయతీ లక్ష్మక్కపాలెం గ్రామంలో గురువారం వైఎస్సార్ సీపీ కార్యకర్త మద్దినేని నరసింహారావుపై మద్దినేని వెంకటనారాయణ ఇంజన్ హ్యాండిల్ తీసుకొని హత్యాయత్నానికి ప్రయత్నించాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. కుటుంబానికి సంబంధించిన పొలం విషయంపై నరసింహారావు కోర్టుకు వెళ్లడానికి కారణమయ్యాడని కక్ష పెంచుకొని కనిపించిన ప్రతిసారి వెంకటనారాయణ ప్రభుత్వం మాది నిన్ను చంపితే నీకు దిక్కు ఎవరని బెదిరిస్తూ వచ్చాడు. శుక్రవారం ఎవరూ లేని సమయంలో ఎద్దులు తోలుకొని వస్తున్న మద్దినేని నరసింహారావుపై హత్యాయత్నం చేయబోయాడు. ఈ దాడిలో నరసింహారావు తలకు తీవ్ర గాయాలు కావడంతో 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనలో పోలీసులు హైడ్రామా నడిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు టంగుటూరు మండలంలో ఈ ఘటన జరగగా, ఇది సంతనూతలపాడు మండలం కింద వస్తుందని సంతనూతలపాడులో కేసు నమోదు చేస్తామని తెలిపారు. పోలీసులు కావాలనే ఈ కేసును సంతనూతలపాడుకి పంపిస్తున్నారని తమకు న్యాయం చేయాలని బాధితుడు డిమాండ్ చేస్తున్నాడు.

## ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం


నగదు అందిస్తున్న కదిరి పార్థసారథి, నాయకులు

**సీఎస్‌పురం (పామూరు):** మండలంలోని మిట్టపాలెం ఎస్సీకాలనీకి చెందిన పేద మహిళ ఇంటి నిర్మాణం కోసం ఇటీవల మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు విరాళం ప్రకటించారు. ఈసందర్భంగా శుక్రవారం డీకాల శాంతి కుటుంబ సభ్యులకు విరాళం నగదు రూ.40 వేలను కదిరి పార్థసారథి, మరో దాత గోను చంద్రశేఖర్‌రెడ్డి రూ.20 వేలు అందజేశారు. కార్యక్రమంలో డీస్ డాక్టర్ వీరన్నగౌడ్, ఉపసర్పంచ్ టీ బాబూరావు, పట్నం తిరుపతయ్య, శ్రీనివాసులు, డీ మాలకొండయ్య, షేక్.నాయబ్ రసూల్ పలువురు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మద్దిపూడి:** మండలంలోని కాకర్ల, మద్దిపూడి, జువ్విగుంట సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం రెండున్నర గంటల పాటూ విద్యుత్ సరఫర నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ సుబ్బారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 నుంచి ఉదయం 9 గంటల వరకు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు మరమ్మతులు చేస్తున్నారని, అందుకోసం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు గమనించాలని కోరారు.

## ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్


అడ్మిషన్‌లు నమోదు చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**సీఎస్‌పురం(పామూరు):** ఇంటర్‌లో అడ్మిషన్‌ల కోసం అధ్యాపకులు క్యాంపెయినింగ్ చేశారు. మండలంలోని శీలం వారిపల్లెలోని కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లస్ 2 నందు 2025-26 విద్యాసంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం కళాశాల అధ్యాపకులు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ నాగినేని తిరుపతయ్య ఆధ్వర్యంలో క్యాంపెయినింగ్ చేపట్టారు. ఈసందర్భంగా మైలుచర్ల, వి.బైలు, చెన్నపునాయునిపల్లె, గణేషునిపల్లె, రేగులచెలక, అంబవరం, ఎ.కొత్తపల్లె గ్రామాల్లో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలలోని వసతులు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు వివరించి పిల్లలను కళాశాలలో చేర్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు నారిశెట్టి వెంకటరామయ్య, జి.రవిబాబు, డి.నాగేశ్వరరావు, వి.సాంబశివరాలు పలువురు పాల్గొన్నారు.

## వేసవిలో జీవాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


పశువుల తొట్లను పరిశీలిస్తున్న డాక్టర్ బేబీ రాణి

**పీసీపల్లి:** పశుపోషకులు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ బేబీ రాణి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదఅలవలపాడు, గుదేవారిపాలెంలో పశు వైద్యశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో పశువులు నీటి కోసం ఇబ్బంది పడకుండా మండలానికి 82 పశువుల నీటి తొట్లను నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం 75% రాయితీపై జొన్నలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

**పొన్నలూరు:** పాడిరైతులు పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ బేబీరాణి అన్నారు. శుక్రవారం ఆమె పొన్నలూరు, చౌటపాలెం పశువైద్యశాలలను తనిఖీ చేసి రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తాగునీరు సరఫరా

సాక్షి ఎఫెక్ట్..

**మద్దిపూడి:** ఎట్టకేలకు అధికారులు మొద్దు నిద్ర వీడారు. మండలంలో రామతీర్థం వాటర్ స్కీమ్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురి కావడంతో గత 8 రోజులుగా మండలంలోని 32 గ్రామాలకు రామతీర్థం నీటి సరఫర నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో 'దాహం కేకలు' అనే శీర్షికతో సాక్షి దినపత్రిక శుక్రవారం కథనం ప్రచురించింది. ఇందుకు స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ జైపాల్ తెలిపారు. అలాగే చెడిపోయిన మోటారును తొలగించి ఆ స్థానంలో మరో మోటరును ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో మండలంలోని గుండ్లసముద్రం, పన్నూరు, అగ్రహారం, వల్లాయపాలెం, కాకర్ల, శివరాయునిపేట, మద్దిపూడి, చిలంకూరు, చిమట తదితర గ్రామాలకు రామతీర్థం నీరు సరఫరా చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం సమస్యను పరిష్కరించిన సాక్షికి వారు కృతజ్ఞతలు తెలిపారు.


రామతీర్థం నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

## అధికారుల నిర్లక్ష్యం, కూలీలకు శాపం


కూలి కోసం పక్క మండలాలకు వెళ్తున్న కూలీలు

**పీసీపల్లి:** గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంతోమందికి అన్నం పెడుతోంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని నిర్వీర్యం చేసింది. ఇప్పటివరకు గ్రామాల్లో పనులు ప్రారంభం కాలేదు. దీంతో బతుకు జీవుడా అంటూ కూలీలు పని కోసం ఇతర మండలాలకు వెళ్లి పొట్ట పోసుకుంటున్నారు. మండల అధికారులను అడిగితే పూర్తిస్థాయిలో సిబ్బంది లేరని బుకాయిస్తున్నారు. మరోసారి అడిగితే కొత్త పనులకు అప్రూవల్ రాలేదంటూ కాలయాపన చేస్తున్నారని మేట్లు, కూలీలు ఆరోపిస్తున్నారు. మండలంలోని 1200 జాబ్ కార్డులు ఉండగా, 6000 మంది కూలీలు 18 పంచాయతీల్లో పని కోసం ఎదురు చూస్తున్నారు. ఉన్నతస్థాయిలో అధికారులు పని కల్పించాలని పదేపదే అధికారులకు చెప్తున్నా కింది స్థాయిలో మాత్రం అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మండలంలో ఉపాధి పని ప్రారంభించాలని కూలీలు కోరుతున్నారు.

## పేదలకు ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలి

**హనుమంతునిపాడు:** అన్యాక్రాంతం చేసిన ప్రభుత్వ భూమి పట్టాలు రద్దు పరిచి అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు డిమాండు చేశారు. శుక్రవారం మండల సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో మిట్టపాలెం గ్రామానికి చెందిన భూమిలేని నిరుపేదలు గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రాములు, ఏసేబు, కె.కొండయ్య, గోన స్వర్ణ, నిర్మల తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**టంగుటూరు:** రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఈఘటన మండలంలోని టంగుటూరు, సింగరాయకొండ రైల్వే స్టేషన్ల మధ్య లభ్యమైనట్లు జీఆర్పీ ఎస్సై కే మధుసూదన్‌రావు తెలిపారు. మృతుడి వయసు 30 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని కుడి భుజంపై ఓమ్ అని హిందీలో పచ్చబొట్టు ఉందని, భుజం కింద రామ్ అని పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతుడి దగ్గర ఎటువంటి ఆధారాలు లభించలేదని అన్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు ఎస్సై 94406 27647 సంప్రదించాలని తెలిపారు.

## కిరణ్‌పై చర్యలు తీసుకోవాలి



**కనిగిరిరూరల్:** మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసని ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై చర్యలు తీసుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టీడీపీ అధినేతల సూచనల మేరకు కిరణ్ ఒక ప్రణాళికా ప్రకారం అసభ్య పద జాలంతో అనుచిత వాఖ్యలు చేశారని తీవ్రంగా మండిపడ్డారు. టీడీపీ డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# వైస్ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ


రామ తులసమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

**కొండపి:** మండలంలోని అనకర్లపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, వైస్ ఎంపీపీ వేముల ప్రసాద్ తల్లి రామ తులసమ్మ అనారోగ్య కారణంతో కొన్ని రోజుల క్రితం మరణించింది. విషయం తెలుసుకున్న పార్టీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం ప్రసాద్ గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తులసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి, కొండపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, బచ్చలకోటు, మండవ మాలకొండయ్య, మహేంద్ర చౌదరి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.